గొర్రెల కొనుగోళ్ల కేసు ఏసీబీకి అప్పగింత

హైదరాబాద్, జనవరి 16 (నమస్తే తెలంగాణ): గొర్రెల పంపిణీ పథకంలో భాగంగా కొనుగోళ్లలో మోసం జరిగిందంటూ వచ్చిన ఆరోపణల కేసును రాష్ట్ర ప్రభుత్వం ఏసీబీకి అప్పగించింది. సుమారు రూ.2.10 కోట్ల మేర మోసం జరిగిందంటూ ఇద్దరు అసిస్టెంట్ డైరెక్టర్లపై గచ్చిబౌలి పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. ప్రకాశం జిల్లాకు చెందిన 18 మంది నుంచి పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు కేశవసాయి, రవి కుమార్, రంగారెడ్డి జిల్లాకు చెందిన కాంట్రాక్టర్లు మొయినుద్దీన్, ఆయన కుమారుడు ఇక్రమ్‌తో కలిసి మొత్తం 133 యూనిట్ల (ఒక్కో యూనిట్కు 21 చొప్పున)ను కొని, తమకు డబ్బు చెల్లించలేదని ప్రకాశం జిల్లాకు చెందిన ఏడుకొండలు గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. నిరుడు ఆగస్టు 13 నుంచి 23 తేదీల మధ్యన 10 రోజుల్లో వీటిని సరఫరా చేశామని, తమ నుంచి బ్యాంకు ఖాతాల వివరాలు తీసుకున్నా.. ఇప్పటివరకు చెల్లించాల్సిన నగదును జమ చేయలేదని, పలుమార్లు పశుసంవర్ధక శాఖ ఆఫీసుకు వెళ్లి అడిగినా ఫలితం లేకపోయిందని ఏడుకొండలు ఆరోపించారు. ఈ విషయాన్ని పరిశీలించిన పోలీసులు ఎస్ఐఆర్‌లో ఇద్దరు అసిస్టెంట్ డైరెక్టర్లతో పాటు కాంట్రాక్టర్లయిన తండ్రీ కొడుకులను నిందితులుగా పేర్కొన్నారు. దీనిపై త్వరలోనే విచారణ ప్రారంభం కానున్నది. అయితే, పశుసంవర్ధక శాఖలో మాయమైన ఫైళ్ల గురించి కూడా ఏసీబీ అధికారులు దృష్టి సారించనున్నారు.

ముమ్మాటికీ కక్ష సాధింపే: శ్రీనివాస్ యాదవ్

వాస్తవాలను తెలుసుకోకుండా గొర్రెల పంపణీ కేసును ఏసీబీకి అప్పగించడాన్ని యాదవ సంఘాల జేఏసీ చైర్మన్ గోసుల శ్రీనివాస్‌యాదవ్ ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ఈ కేసులో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ పేరును చేర్చి, ఆయన ప్రతిష్ఠను దెబ్బతీసే విధంగా ఆరోపణలు చేయడం సరికాదని హితవు పలికారు. అనుమానాలుంటే తొలుత శాఖాపరమైన దర్యాప్తు జరపాలి కానీ, ఏ ఆధారాలు లేకుండా ఏకంగా ఏసీబీ దర్యాప్తునకు ఆదేశించడం రాజకీయ కక్ష సాధింపులకు పాల్పడటమేనని పేర్కొన్నారు. బడుగు నేతలను వేధించి అణగదొక్కాలనే కుట్రలో భాగంగానే తెరపైకి తలసాని పేరును తీసుకొచ్చారని, ఆయనను వేధిస్తే బలహీనవర్గాల ప్రజలు తిప్పికొడతారని శ్రీనివాస్‌యాదవ్ హెచ్చరించారు.

'సఖి నివాస్' పేరిట ఉమెన్ హాస్టళ్లు

- ఉద్యోగాలు చేసే గ్రామీణ మహిళలకు ప్రత్యేక వసతి
- చిన్నారుల సంరక్షణకు డే కేర్ సెంటర్ ఏర్పాటు
- స్థల సేకరణకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ఆదేశాలు

హైదరాబాద్, జనవరి 16 (నమస్తే తెలంగాణ) : ఉన్నత చదువులు, ఉద్యోగాల కోసం వచ్చే విద్యార్థులకు, గృహిణులకు యూనివర్సిటీలు ఇకనుంచి ఆశ్రయం కల్పించనున్నాయి. ఇందుకు వర్సిటీల్లో ప్రత్యేకంగా వర్కింగ్ ఉమెన్ హాస్టళ్లు నిర్వహించనున్నాయి. అయితే అడ్మిషన్ మాత్రం ఇవ్వరు.. వసతిని మాత్రమే కల్పిస్తరు. ఈ హాస్టళ్లను మహిళా శిశు సంక్షేమశాఖ ఏర్పాటు చేయనుండగా, నిర్మాణానికియ్యే వ్యయాన్ని ఆ శాఖయే భరిస్తుంది. మెరుగైన విద్య, ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకొనేందుకు ఇటీవలికాలంలో గ్రామీణ మహిళలు, బాలికలు టైర్ -1 నగరాలు, మెట్రో నగరాలకు వలసపోతున్నారు. అయితే, వీరికి నగరాల్లో సురక్షిత వాతావరణం, వసతిని కల్పించేందుకు'సఖి నివాస్' పేరిట వర్కింగ్ వుమెన్స్ హాస్టళ్లను ఏర్పాటు చేసేందుకు మహిళా శిశుసంక్షేమశాఖ ముందుకొచ్చింది. వీటి నిర్మాణానికి అనువైన స్థలాలను గుర్తించాలని యూజీసీ కార్యదర్శి మనీశ్ జోషి సూచించారు. ఈ మేరకు యూనివర్సిటీల వీసీలు, కాలేజీలు, విద్యాసంస్థల ప్రిన్సిపాళ్లకు ఆయన లేఖ రాశారు. రాబోయే 10 రోజుల్లో తమ పరిధిలోని 10 నుంచి 15 స్థలాలను గుర్తించి ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. హాస్టళ్లో వసతి, భోజనంతో పాటు డే కేర్ సెంటర్ నిర్వహిస్తారు. .

రిటైర్ అయినా కొనసాగుతున్నదెవరు?

- వివరాలు కోరిన సీఎస్

హైదరాబాద్, జనవరి 16 (నమస్తే తెలంగాణ): రిటైర్ అయినా విధుల్లో కొనసాగుతున్న అధికారుల వివరాలు ఇవ్వాలని సీఎస్ శాంతికుమారి అన్ని శాఖల కార్యదర్శులను మంగళవారం ఆదేశించారు. పునర్నియామకం, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఇలా ఏ శాఖలో, ఏ విభాగంలో, ఏ హోదాలో పనిచేస్తున్నారు? వారికి ఎంత వేతనం చెల్లిస్తున్నారు? సమగ్ర వివరాలను బుధవారం సాయంత్రానికి అందజేయాలని ఆదేశాలు జారీ చేశారు.

2011 ముందు మెడికల్ కేస్ షీట్లకు దరఖాస్తులు

హైదరాబాద్, జనవరి 16 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలోని ప్రభుత్వ దవాఖానల్లో 2011 జనవరి 1కి ముందు చికిత్స పొందిన వ్యక్తుల కేస్-షీట్లను ధ్వంసం చేయనున్నట్టు మెడికల్ రికార్డ్స్ విభాగం తెలిపింది. ఈ మేరకు నిరుడు జూన్ 15న నోటిఫికేషన్ జారీ చేసినట్టు వెల్లడించింది. ఆ తేదీకి ముందు చికిత్స పొందినవారు ఎవరైనా తమ రికార్డులు కావాలనుకొంటే తమ విభాగానికి వచ్చి దరఖాస్తు చేసుకొని, తీసుకెళ్లాల్సిందిగా సూచించింది.

మైనార్టీ గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తులు

హైదరాబాద్, జనవరి 16 (నమస్తే తెలంగాణ) : మైనార్టీ గురుకులాల్లో 5 నుంచి 8 తరగతుల్లో, ఇంటర్ ఫస్టియర్ (సీవోఈ)లో ప్రవేశాలు పొందే విద్యార్థులు ఫిబ్రవరి 6లోపు www.tmreistelangana. cgg. gov.in ద్వారా దరఖాస్తు చేసుకోవాలని టీఎంఆర్‌ఈఐఎస్ సెక్రటరీ ఐసా మసరత్ ఖానాం తెలిపారు. వివరాలకు 040- 2343 7909, https://tsswreisjc.cgg. gov.in ను సంప్రదించాలని సూచించారు.

సీజేఐ వద్దకు బాబు కేసు

- ద్విసభ్య ధర్మాసనం భిన్నమైన తీర్పు
- సెక్షన్ 17ఏ వర్తింపుపై కుదరనిఏకాభిప్రాయం
- గవర్నర్ అనుమతి లేకుండా బాబుపై కేసు చట్టవిరుద్ధం: జస్టిస్ బోస్
- చట్ట సవరణకు ముందు జరిగిన నేరానికి అనుమతి అనవసరం: జస్టిస్ బేలా

న్యూఢిల్లీ, జనవరి 16 (నమస్తే తెలంగాణ): ఒక చట్టానికి సవరణ జరిగితే.. అంతకుముందు జరిగిన నేరాలకు ఈ సవరణల నిబంధనల కింద కేసు నమోదు చేయవచ్చా? లేక ఆ సవరణలకు ముందున్న పాత చట్టం ప్రకారం కేసు నమోదు చేయాలా? ఈ న్యాయ మీమాంసపై సుప్రీంకోర్టు న్యాయమూర్తులు రెండు భిన్నమైన తీర్పులు వెలువరించారు. టీడీపీ అధినేత, ఏపీ మాజీ సీఎం చంద్రబాబుపై స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణంలో నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేసే విషయంలో సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం భిన్నమైన తీర్పును వెలువరించింది. ధర్మాసనంలోని ఇద్దరు న్యాయమూర్తులు తమ మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని విస్తృత ధర్మాసనానికి నివేదించాలని నిర్ణయించారు. ఈ కేసులో అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 17ఏ చంద్రబాబుకు వర్తిస్తుందా లేదా అన్న దానిపై జస్టిస్ అనిరుద్ధ బోస్, జస్టిస్ బేలా ఎం త్రివేదీల మధ్య భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. సెక్షన్ 17ఏ ప్రకారం ఓ ప్రజా ప్రతినిధి లేదా ఉన్నతస్థానంలోని ప్రభుత్వ ఉద్యోగి తన విధి నిర్వహణలో అక్రమాలకు పాల్పడితే వారిపై చట్టపరమైన చర్య తీసుకొనే ముందు వారి పై అధికారి నుంచి తప్పనిసరిగా అనుమతి పొందాలి. ఇద్దరు జడ్జీలలో సీనియర్ అయిన జస్టిస్ బోస్ మాట్లాడుతూ.. 'ఈ కేసులో సెక్షన్ 17ఏను వర్తింపచేసే విషయంలో మాకు భిన్నాభిప్రాయాలున్నందున సరైన నిర్ణయం తీసుకొనేందుకు ఈ అంశాన్ని చీఫ్ జస్టిస్ ముందుంచుతున్నాం' అని చెప్పారు. ఈ కేసును వేర్వేరు తీర్పులు చెప్పిన ఆ ఇద్దరు న్యాయమూర్తులు లేని ఫుల్ బెంచ్‌కి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి నివేదించనున్నారు. చంద్రబాబును రిమాండ్‌కు పంపుతూ సీఐడీ మేజిస్ట్రేట్ ఇచ్చిన తీర్పును, ఆయనపై దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను కొట్టివేస్తూ ఏపీ హైకోర్టు ఇచ్చిన తీర్పును కూడా ద్విసభ్య ధర్మాసనం సమర్థించింది.

గవర్నర్ అనుమతి అనవసరం

జస్టిస్ బేలా త్రివేది తన తీర్పులో.. అవినీతి నిరోధక చట్టాన్ని సవరించడానికి (2018 జూలైకి ముందు) జరిగిన నేరాలకు సవరణ చట్టంలోని సెక్షన్ 17ఏ వర్తించదని పేర్కొన్నారు. చంద్రబాబు కేసులో గవర్నర్ అనుమతి పొందాల్సిన అవసరం లేదన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ స్కాం కేసులో ఐపీసీ, పీసీ చట్టం.. రెండింటి ప్రకారం విచారణ చేయవచ్చని చెప్పారు. చంద్రబాబుపై ఐపీసీ సెక్షన్ల కింద కూడా నేరాభియోగాలు నమోదైన ఈ కేసులో కేవలం సెక్షన్ 17ఏ కింద అనుమతులు పొందలేదన్న నెపంతో ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయలేమని తేల్చి చెప్పారు. 2018లో చట్ట సవరణ చేయడానికి ముందే స్కిల్ డెవలప్‌మెంట్ స్కాం జరిగిందన్నారు. 'కేసును కొట్టేయాలన్న చంద్రబాబు పిటిషన్‌ను ఆమోదించలేం. చట్టం రాక ముందు కాలానికి దీన్ని వర్తింపజేస్తే సరికొత్త వివాదాలకు తెరలేపినట్టు అవుతుంది' అని అన్నారు. ఏపీ సీఐడీ తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపిస్తూ.. స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో అవినీతి 2014-2016 మధ్య జరిగిందని, బాబుపై ఎఫ్ఐఆర్‌కు, విచారణకు గవర్నర్ అనుమతి అవసరం లేదని చెప్పారు.

గవర్నర్ అనుమతి పొందాల్సిందే

గత ఏడాది సెప్టెంబర్ 22న క్వాష్ పిటిషన్‌ను కొట్టివేస్తూ ఏపీ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో చంద్రబాబు నాయుడు స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ ముగించిన ద్విసభ్య ధర్మాసనం అక్టోబర్ 17న తీర్పును రిజర్వులో ఉంచింది. జస్టిస్ అనిరుద్ధ బోస్ మంగళవారం తన తీర్పును వెలువరిస్తూ.. 'సెక్షన్ 17ఏ ప్రకారం చంద్రబాబుపై దాఖలైన కేసులో పోలీసులు గవర్నర్ అనుమతి తీసుకోవాలి. అనుమతి లేకుండా కేసు నమోదు/దర్యాప్తు చెల్లదు. ఏపీ సీఐడీ చర్యలు చట్టవిరుద్ధం' అని పేర్కొన్నారు. చంద్రబాబును అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 13(1)సీ, డీ, 13(2) ప్రకారం విచారణ చేయడానికి వీలులేదు అని అన్నారు. ఇప్పుడైనా సరే సంబంధిత అధికారి నుంచి ఆ అనుమతి పొందవచ్చు అని అన్నారు. అవినీతి నిరోధక చట్టానికి 2018 జూలైలో చేసిన సవరణ ప్రకారం.. ప్రజా ప్రతినిధి లేదా అధికారి తాను తీసుకున్న నిర్ణయం ద్వారా ప్రభుత్వ ఖజానాకు నష్టం కలిగించినా లేక అవినీతికి పాల్పడినా వారిపై దర్యాప్తు, విచారణ చేప ట్టే ముందు పైఅధికారి నుంచి అనుమతి పొందాలి' అని స్పష్టం చేశారు.

కన్ఫర్డ్ ఐఏఎస్‌గా ఇద్దరి ఎంపిక

- ఇద్దరూ వాణిజ్య పన్నుల శాఖ నుంచే
- సీనియర్లను విస్మరించారన్న విమర్శలు

హైదరాబాద్, జనవరి 16 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర సర్వీసులకు చెందిన ఇద్దరు గ్రూప్-1 అధికారులు ఐఏఎస్ హోదా పొందారు. ఈ మేరకు యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం పంపింది. గత ఏడాది రాష్ట్రానికి చెందిన అయిదుగురు అధికారులు కన్ఫర్డ్ ఐఏఎస్ సాధించగా.. ఈ సారి ఇద్దరు అధికారులు ఐఏఎస్ హోదా పొందారు. వారిద్దరు వాణిజ్య పన్నుల శాఖలో జాయింట్ కమిషనర్లుగా పనిచేస్తున్న జీ ఫణీందర్ రెడ్డి, కే సీతాలక్ష్మి అని యూపీఎస్సీ ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వం రెండు ఐఏఎస్ ఖాళీల భర్తీ కోసం నుంచి పది మంది పేర్లను కేంద్రానికి పంపించింది. ఇంటర్వ్యూ బోర్డులో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సీఎంవో ముఖ్యకార్యదర్శి శేషాద్రి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సునీల్‌శర్మ సభ్యులుగా ఉండగా.. యూపీఎస్సీ నుంచి సుమన్‌శర్మ బోర్డు చైర్మన్‌గా వ్యవహరించారు. వీరు తెలంగాణ నుంచి మొత్తం పది మంది హాజరైతే ఇద్దరు వాణిజ్య పన్నుల శాఖకే చెందిన అధికారులను ఎంపిక చేశారు.

ఏడాదిలో ముగ్గురు అక్కడి నుంచే!

రాష్ట్ర ప్రభుత్వ కోటాలో ఐఏఎస్‌కు వెళ్లేవారు చాలా తక్కువగా ఉంటారు. గ్రూప్-1లో సీనియర్‌గా ఉన్నవాళ్లను రాష్ట్ర ప్రభుత్వం యూపీఎస్సీకి పంపుతుంది. అన్ని డిపార్ట్‌మెంట్లలో బాగా పనిచేసిన వారిని గుర్తించి వారి పేర్లను ఇంటర్వ్యూ కోసం యూపీఎస్సీకి పంపుతారు. యూపీఎస్సీ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ముగ్గురిని ఇంటర్వ్యూబోర్డులో సభ్యులుగా చేరుస్తుంది. ఒక అభ్యర్థి ఎంపికలో ఈ ముగ్గురు సీనియర్ ఐఏఎస్ అధికారులు అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తారు. గత ఏడాది అయిదు పోస్టులు ఖాళీ అయితే.. వీటికి 25 మందిని ఇంటర్వ్యూ కోసం పంపారు. ఒక్కొక్క డిపార్ట్‌మెంట్ నుంచి ఒక్కొక్కరు ఎంపికయ్యారు. వీరిలో హరిత అనే గ్రూప్-1 అధికారి కమర్షియల్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన వారే. ఈ సారి రెండు ఖాళీలకు ఎంపికైన ఇద్దరు కూడా కమర్షియల్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్‌కే చెందిన వారు కావడం గమనార్హం.

సీనియర్ల గుర్రు..

కొత్తగా ఇద్దరు అధికారులకు ఐఏఎస్ హోదా రావడంపై ఇప్పటివరకు అనేకసార్లు యూపీఎస్సీ ఇంటర్వ్యూలకు వెళ్లివచ్చిన అధికారులు గుర్రుగా ఉన్నారు. ఈసారి ఐఏఎస్ హోదా వచ్చినవారు మొదటి ప్రయత్నంలోనే ఎంపికయ్యారు. వారిద్దరు తెలంగాణేతరులు అన్న ప్రచారం సోషల్ మీడియాలో బలంగా సాగుతున్నది. వీరిద్దరి కన్నా మెరిట్‌లిస్టులో పైస్థానాల్లో ఉన్న వేముల శ్రీనివాసులు, యాదగిరిరావు, చంద్రశేఖర్‌రెడ్డి, వీ సైదా వంటివారిని విస్మరించారన్న వాదన అధికారుల్లో వినిపిస్తున్నది. ఇప్పుడు ఎంపికైన ఫణీందర్‌రెడ్డి ముఖ్యమంత్రి కార్యాలయంలోని ఒక అధికారికి దగ్గరి బంధువు అన్న చర్చ కూడా వినిపిస్తున్నది.

విద్యా - ఉద్యోగ సమాచారం

టీఎస్ సీవోఈ సెట్ గడువు పెంపు

హైదరాబాద్, జనవరి 16 (నమస్తే తెలంగాణ) : రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభ కళాశాల (సీవోఈ)లో 2024-25 విద్యాసంవత్సరానికి ఇంటర్ మొదటి ఏడాదిలో ప్రవేశాలకు దరఖాస్తు గడువును ఈ నెల 20 వరకు పొడిగించినట్టు గురుకులాల కార్యదర్శి నవీన్ నికోలస్ తెలిపారు. దరఖాస్తులను www.tswreis.ac.in లేదా https://tsswreisjc. cgg.gov.in సంప్రదించాలని సూచించారు.

వార్షికోత్సవాలు, స్నాతకోత్సవాలకు ఖాదీ వస్త్రాలే ..

హైదరాబాద్, జనవరి 16 (నమస్తే తెలంగాణ) : వర్సిటీలు, కాలేజీల్లో నిర్వహించే స్నాతకోత్సవాలు, వార్షికోత్సవాలు, వేడుకల్లో విద్యార్థులు ఖాదీ వస్త్రాలనే ధరించేలా చూడాలని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) పునరుద్ఘాటించింది. ఈ మేరకు యూజీసీ కార్యదర్శి మనీష్‌జోషి మంగళవారం విద్యాసంస్థలకు లేఖలు రాశారు. 2015, 2019లో ఇదే తరహా ఆదేశాలిచ్చామని, పలు విద్యాసంస్థలు ఖాదీ వస్త్రువులను వినియోగిస్తున్నాయని మనీష్ జోషి లేఖలో ప్రస్తావించారు. దీంతో చేనేత పరిశ్రమకు తోడ్పాటునందించినట్టు అవుతుందని పేర్కొన్నారు. దేశంలోని యూనివర్సిటీలు విద్యార్థులను ఈ దిశగా ప్రోత్సహించాలని సూచించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలను https ://uamp.ugc.ac. inలో అప్‌లోడ్ చేయాలని చెప్పారు.

వీరు ప్రైమరీ టీచర్ పోస్టుకు అనర్హులు

హైదరాబాద్, జనవరి 16 (నమస్తే తెలంగాణ) : నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూల్ (ఎన్ఐవోఎస్) ద్వారా డీఈఐడీఈ పూర్తిచేసిన అభ్యర్థులు ప్రైమరీ టీచర్‌కు అర్హులా? కాదా? అన్న అంశంపై స్పష్టత వచ్చింది. వీరు ఈ టీచర్ పోస్టులకు అనర్హులని సుప్రీంకోర్టు తేల్చింది. రెండేండ్ల డీఈఐఈడీ రెగ్యులర్ కోర్సు, ఎన్ఐవోస్ ద్వారా జారీచేస్తున్న డీఈఐఈడీ ఒక్కటి కాదని ఇటీవలే సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. గతంలో ఉత్తరాఖండ్ హైకోర్టు ఈ రెండు కోర్సులు సమానమమేని తీర్పునివ్వగా, అది చెల్లదని తాజాగా సుప్రీంకోర్టు తేల్చింది.

దక్షిణ మధ్య రైల్వే
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనం వివరాలను మా వెబ్సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

ఇ-టెండరు ప్రకటన నం. 02-2024
తేది: 13/01/2024

భారత రాష్ట్రపతి తరపున వ్యవహరిస్తూ సీనియర్ డివిజినల్ ఇంజినీర్/ కోఆర్డినేషన్/ గుంతకల్ వారు దిగువ పనుల కొరకు ఇ-టెండర్లు కోరుచున్నారు.
ముగింపు తేది మరియు సమయం: 09-02-2024న 15.00గం.వరకు.

క్ర.సం.01, టెండరు నం. Engg-GTL-Coord-1570, పని వివరణ: SW-I: KLU-GTL సెక్షన్: బాక్స్ పుషింగ్ మెథడ్ ద్వారా 2x5.0x3.60m RCC బాక్స్‌గా GPU-GTL స్టేషన్ల మధ్య కి.మీ. 278/5-6 వద్ద LC No. 157 స్థానంలో రోడ్ అండర్ బ్రిడ్జ్ (సబ్‌వే) యొక్క ప్రతిపాదిత నిర్మాణం. SW-II: RU-GY సెక్షన్: బాక్స్ పుషింగ్ మెథడ్ ద్వారా కృష్ణాపురం మరియు కడప స్టేషన్ల మధ్య కి.మీ. 260/11-13 వద్ద LC No. 120 స్థానంలో 2x5.0x4.5m (రెండు బాక్సులు) సైజ్ RCC బాక్స్‌గా RUB No. 512-A యొక్క ప్రతిపాదిత నిర్మాణం. ప్రకటిత విలువ: రూ. 20,24,55,769.05పై, బయానా: రూ. 11,62,300.00పై

క్ర.సం.02, టెండరు నం. Engg-GTL-Bridges-1571, పని వివరణ: రేణిగుంట-గూడూరు సెక్షన్: M60 గ్రేడ్ గల 4x12.20m PSC స్లాబ్స్ (పోస్ట్ టెన్షన్డ్)తో వంతెన నం. 33 అప్ కొరకు స్టీల్ గిర్డర్ల యొక్క ప్రతిపాదిత పునఃస్థాపన. ప్రకటిత విలువ: రూ. 1,77,64,864.94పై, బయానా: రూ. 2.38,800.00పై

బిడ్ డాక్యుమెంటు మరియు ఇతర వివరాల కొరకు http://ireps.gov.inకు లాగిన్ అవ్వండి.
ఏదైనా సవరణ ఆన్‌లైన్‌లో మాత్రమే జారీచేయబడుతుంది.
డివిజినల్ రైల్వే మేనేజర్/పనులు/గుంతకల్

టెండరు నం. Y/SG/36/2023-24/22
తేది: 16.01.2024

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజినల్ సిగ్నల్ & టెలికాం ఇంజినీర్, హైదరాబాద్ డివిజిన్, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు దిగువ పనుల కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా 12-02-2024న 11.30 గంటల వరకు బహిరంగ టెండర్లు కోరుచున్నారు.
టెండరు తేది: 16-01-2024

క్ర.సం.01, టెండరు నం. Y/SG/36/2023-24/22, పని పేరు: హైదరాబాద్ డివిజన్: హైదరాబాద్ డివిజన్‌లో బ్రాంచ్ లైన్స్‌తో సహా సికింద్రాబాద్ (మినహా)-ముద్ఖేడ్ జంక్షన్ (మినహా) మరియు సికింద్రాబాద్ (మినహా)- డోన్ జంక్షన్ (మినహా) సెక్షన్లలో సిగ్నల్ అస్సెట్లకు మరమ్మతులు చేపట్టుట. సుమారు విలువ: రూ. 1,16,67,145.80, బయానా: రూ. 2,08,300/-

సీనియర్ డివిజినల్ సిగ్నల్ & టెలికాం ఇంజినీర్, హైదరాబాద్
A0061

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in దర్శించండి.